ప్రజాశక్తి

మంగళవారం 28 మార్చి 2023 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

హోరాహోరీగా 'బార్' ఎన్నికలు

- అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల పదువుల్లో సుందర్, శ్రీధర్ ఆధిక్యత
- మహిళా కార్యదర్శిగా జయలక్ష్మి విజయం

ప్రజాశక్తి-విజయవాడ

బెజవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం హోరాహోరీగా జరిగాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా సాగాయి. 117 ఏళ్ల చరిత్ర కలిగిన బెజవాడ బార్ అసోసియేషన్‌కు ప్రస్తుతం 117వ సారి ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్‌ను ప్రతి ఏటా ఎన్నికలు జరుగుతాయి. విజయవాడ సివిల్ కోర్టుల భవన సముదాయం సమీపంలోని కెఎల్‌రావు భవన్లో పోలింగ్ జరిగింది. బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ గుర్తింపు కార్డు కలిలిగిన న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బార్ అసోసియేషన్లో మొత్తం 2,432 మంది ఓటర్లున్నారు. వీరిలో 608 మంది మహిళా న్యాయవాదులు. పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం ఐదు గంటల నుంచి అర్థరాత్రి వరకూ లెక్కింపు నిర్వహించారు. రాత్రి 11.30 గంటలకు అందిన సమాచారం ప్రకారం... ఈఎన్నికల్లో బార్ అధ్యక్ష పదవికి పోటీ చేసిన బి డేవిడ్ రత్నకుమార్‌పై కెబి సుందర్ ఆధిక్యతలో ఉన్నారు. అలాగే ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన బొడ్డపాటి భార్గవపై పుప్పాల శ్రీనివాసరావు ముందంజలో ఉన్నారు. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన అరిగల శివరామప్రసాద్ (రాజా)పై జన్ను శ్రీధర్ ఆధిక్యతలో ఉన్నారు. జాయింట్ సెక్రటరీకి పోటీ పడిన నరహరిశెట్టి జ్యోతి కన్నా కొనకళ్ల మహాలక్ష్మీ వెనుకంజలో ఉన్నారు. అలాగే ట్రెజరర్ పదవికి పోటీపడిన ఎన్‌వివి సుబ్రహ్మణ్యంపై బత్తుల వెంకటేశ్వరరావు ఆధిక్యతలో ఉన్నారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి కొల్లిపర నవీన్‌కుమార్‌పై పగడాల ఆంజనేయులు ముందంజలో ఉన్నారు. మహిళా కార్యదర్శి పదవికి పి.జయలక్ష్మి ఎనిమిది ఓట్ల తేడాతో ఎన్‌వి రాజ్యలక్ష్మిపై గెలుపొందారు.

ఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌గా డిపి రామకృష్ణ వ్యవహరించారు. ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి విష్ణువర్ధన్, గంధం శ్రీనివాసరావుతోపాటు కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. నూతనంగా ఎన్నికయ్యే కమిటీ ఏప్రిల్ 1వ తేదీన బాధ్యతలు స్వీకరిస్తుంది.

ధాన్యం రైతు దైన్యం


- విక్రయించి 35 రోజులైనా జమకాని డబ్బులు
- ఇంకా ఆఫ్‌లైన్లోనే 65 వేల టన్నులు
- రుణ బకాయిలు చెల్లించాలని పిఎసిఎస్‌ల నుండి రైతులకు నోటీసులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి



ధాన్యం కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తయిందనే కారణంతో ఆర్‌బికెల ద్వారా సేకరణ ప్రక్రియను నిలిపివేసిన ప్రభుత్వం...ఇప్పటి వరకు ఆఫ్‌లైన్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్‌లైన్ చేయడానికి పూనుకోలేదు. ఆన్‌లైన్ అయిన నెల రోజులకు కూడా ధాన్యం నగదు రైతుల ఖాతాల్లో జమ కావడం లేదు. ఈలోగా ఖరీఫ్ వరిసాగు పెట్టుబడికి తీసుకున్న రుణాలు తీర్చాలని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్) రైతులకు నోటీసులు జారీ చేస్తున్నాయి. దీంతో ధాన్యం అమ్మిన డబ్బులు రాకుండా అప్పు ఎలా తీర్చాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈనేపథ్యంలో ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ పలువురు రైతులు స్పందన కార్యక్రయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. ఆఫ్‌లైన్లో ధాన్యం అమ్మిన రైతుల పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయి. ఉంగుటూరు మండలం చాగంటిపాడు గ్రామానికి చెందిన పసుపులేటి వెంకట సుబ్బారావు ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన 1.81 ఎకరాల్లో పండించిన ధాన్యాన్ని రైసు మిల్లుకు తోలాడు. ఒక్కొక్కటి 75 కిలోల బస్తాల చొప్పున బరువున్న 68 బస్తాల ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తోలాడు. దీనికిగాను కిరాయిలు, ముఠాకూలీ ఖర్చులు పోను రూ.93,477 నగదును రైతుకు చెల్లించాలి. కానీ 45 రోజులైనా మిల్లుకు తోలిన ధాన్యం ఆన్‌లైన్ కాలేదు. డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియక ఆ రైతు ఆందోళన చెందుతున్నాడు. ఈ రైతు ఖరీఫ్ వరి సాగు పెట్టుబడికిగాను గత ఏడాది ఏప్రిల్ 28వ తేదీన చాగంటిపాడు గ్రామ (మిగతా 6లో)





...మొవ్వ... ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్.

డిమాండు నోటీసు — తేది. 12-1-2023

జ.నెం. 206

శ్రీ/శ్రీమతి ...పసుపులేటి వెంకట సుబ్బారావు... గారికి, మీరు పై పి.ఎ.సి.ఎస్ నుండి పొందిన ఈ దిగువ అప్పుల నిల్వబాకీలు వాయిదా మీరనున్నవి/మీరియున్నవి. కావున వాయిదా తేది లోపల చెల్లించవలెను. లేనిచో చట్టప్రకారం వసూలుకు చర్యలు తీసుకొనబడునని ఇందుమూలంగా తెలియపరచటమైనది.

అప్పు నెం.	అప్పు యిచ్చిన తేది	వాయిదా తేది	వడ్డీ రూ॥	అసలు రూ॥	ఇన్సూరెన్స్ జనతా	ఇన్సూరెన్స్ క్రాపు	మొత్తం రూ॥
C.K.C.C/ 184	28-4-22	27-4-23		60000			60000/-
R.M.G/							
M.T/							93150/-
L.T/ 402		1-4-23	25438	67712			
L.T/							
Others/							
/							

గుమస్తా — ముఖ్య కార్యనిర్వాహణాధికారి

ఉంగుటూరు మండలం చాగంటిపాడు గ్రామ పిఎసిఎస్ నుండి రైతు పసుపులేటి వెంకట సుబ్బారావు తీసుకున్న రూ.60 వేల రుణం తాలూకు రసీదు; పక్కన రుణం తీసుకున్న రైతు

మామిడి వర్షార్పణం

- 20 వేల ఎకరాల్లో పంటకు నష్టం
- ముందుగానే విక్రయాలు ప్రారంభం
- నాణ్యత లేమిపేరుతో ధర పలకని వైనం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఇటీవల కురిసిన అకాల వర్షాల ప్రభావం మామిడి పంటపై తీవ్రంగా పడింది. ముందుగానే అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలదొక్కుకుంటున్న సమయంలో వానల ప్రభావం మామిడి పంటపై పడటంతో నష్ట శాతం బాగా పెరిగింది. ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 20 వేల ఎకరాలలో మామిడి పంట చాలా వరకు దెబ్బతిన్నట్లు అంచనా. జి.కొండూరు, రెడ్డిగూడెం, మైలవరం, నందిగామ, తిరువూరు, గంపలగూడెం తదితర మండలాల్లో నష్టం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసాయి. బలమైన ఈదురు గాలులు వీచాయి. దీనివల్ల కాపు కొస్తున్న పండ్లు, పూలు, పిందెలు రాలిపోయాయి. అంతేకాకుండా వర్షాలు తగ్గిన వెంటనే మామిడి చెట్లకు తెగుళ్లు కూడా సోకినట్లు గుర్తించారు. ప్రధానంగా మసి అచ్చు సోకినట్లు గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లాలో దాదాపు 55వేల ఎకరాలలో మామిడి సాగుచేస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా బంగినపల్లి, చిన్న రసాలు, పెద్ద రసాలు, కలెక్టర్ తదితర రకాల పంటను సాగు చేస్తున్నారు. వీటిల్లో అధికంగా దాదాపు 80 శాతం వరకు బంగినపల్లి సాగు చేస్తుండగా, తక్కిన 20 శాతంలో మిగిలిన రకాల మామిడిని సాగు చేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మామిడికి వాతావరణం అనుకూలించ లేదు. అధిక మంచు, అధిక ఉష్ణోగ్రత, అకాల వర్షాలు వంటి సమస్యలు ముందుకు వచ్చాయి. దీంతో దిగుబడి తగ్గుతుందని అంచనా. హెక్టారుకు నాలుగు నుంచి ఐదు టన్నుల దిగుబడి తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వైరల్ ఇనెఫెక్షన్ల కారణంగా భారీ నష్టం వాటిల్లుతుందనే ఆందోళనలతో రైతులు ముందుగానే పంట కోతను ప్రారంభించారు. ఇదిలా ఉంటే ఆసియాలోనే అతిపెద్దదైన నున్న మామిడి మార్కెట్‌కు రైతుల నుంచి మామిడికాయలు రావడం ప్రారంభమైంది. సాధారణంగా ప్రతి ఏటా ఏప్రిల్ మొదటి వారంలో మామిడికాయల వ్యాపారం ప్రారంభమవుతుంది. అయితే ప్రతికూల వాతావరణం వల్ల రైతులు ఈ సీజన్లో తమ పంటను కొంచెం ముందుగానే అమ్ముకోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో సగటున రోజుకు మార్కెట్‌కు దాదాపు 30 నుంచి 40 టన్నుల మామిడి కాయలు వరకు వస్తున్నట్లు (మిగతా 6లో)



విజయవాడ రూరల్ మండలం నున్నలో నేలరాలిన మామిడి

శిథిలావస్థలో వంతెనలు

రూ.64.5 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు

రెండున్నరేళ్లుగా కాగితాలకే పరిమితం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి


ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆర్ అండ్ బి రహదారులపై ఉన్న 14 వంతెనలు శిథిలావస్థకు చేరాయి. వీటిని అభివృద్ధి చేసేందుకు ఆర్‌అండ్‌బి అధికారులు గత రెండున్నరేళ్లక్రితమే రూ.64.5 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కానీ ఈ ప్రతిపాదనలు ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. దీంతో శిథిలావస్థలో ఉన్న వంతెనలపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది.

ప్రతిపాదనలు ఇలా

మచిలీపట్నం నియోజకవర్గంలో మూడు వంతెనలు, గుడివాడలో రెండు, పామర్రులో రెండు, పెడనలో రెండు, అవనిగడ్డ నియోజకవర్గంలో ఐదు వంతెనలు శిథిలావస్థకు చేరాయి. మొత్తం 14 వంతెనల పునర్నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు.



పామర్రు నియోజకవర్గంలో మొవ్వ- శ్రీకాకుళం రోడ్డులో వంతెన పునర్మిర్మాణానికి రూ.4 కోట్లు, యలమర్రు-దోసపూడి రోడ్డులో దోసపూడి కాల్వపై రూ.3 కోట్లతో రెండు వంతెనల పునర్నిర్మాణానికి మొత్తం రూ.7 కోట్లు అవసరం అవుతాయి. అలాగే మచిలీపట్నం నియోజకవర్గంలో జాతీయ కళాశాల నుంచి ఆకుమూరు వెళ్లే రోడ్డులో శివగంగ డ్రైన్‌పై రూ.4 కోట్లతో, తాళ్లపాలెం నారాయణపురం రోడ్డులో తాళ్లపాలెం డ్రైయిన్‌పై రూ.12.50 కోట్లతో, నందమూరు -గోకవరం రోడ్డులో తాళ్లపాలెం డ్రైన్‌పై రూ. 12.50 కోట్లతో మూడు వంతెనల పునర్నిర్మాణానికి మొత్తం రూ. 29 కోట్లు అవసరమని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలో గుడివాడ- పోలుకొండ, కానుకొల్లు రోడ్డులో (మిగతా 6లో)



వారం		వేళలు
మంగళవారం	ఇఫ్తార్	6.38
బుధవారం	సహరి	4.56

59 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులు కృషి చేయాలని విజయవాడ పోలీసు కమిషనర్ (సిపి) కాంతిరాణాటాటా ఆదేశించారు. సిపి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ప్రజల వద్ద నుంచి స్వీకరించిన ఫిర్యాదుల్లో అత్యధికంగా నగదు లావాదేవీలకు సంబంధించినవి 13 రాగా, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 7 ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించినవి 12 ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించినవి 8 ఫిర్యాదులు, ఇంటి అద్దె విషయం సంబంధించినవి 2 ఫిర్యాదులు, త్వరితగతిన పరిష్కరించాల్సినవి 1 ఫిర్యాదు మరియు ఇతర చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 16 ఫిర్యాదులు, మొత్తం 59 ఫిర్యాదులను పోలీసు అధికారులు స్వీకరించారు. బాధితులు నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా బాధితులతో మాట్లాడటంతో పాటుగా, నడవలేని వికలాంగులు, వద్దుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: క్లాత్, జూట్ బ్యాగ్ల వాడకాన్ని పెంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని నున్న రేడియంట్ హైస్కూల్ విద్యార్థులు సోమవారం ర్యాలీని చేపట్టారు. ర్యాలీని నున్న పంచాయతీ కార్యదర్శి జీటీవీ రమణ ప్రారంభించారు. చిరు వ్యాపారులకు ఐదు వేల క్లాత్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. కరపత్రాల ద్వారా ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరుమళ్ల మోహన్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ అవుతు మధుసూదన్‌రెడ్డి కరస్పాండెంట్ అనురాధ పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడరూరల్: గొల్లపూడి భూసార పరీక్ష కేంద్రంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో గల తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ డివిజన్ లలో పనిచేయుచున్న ఎఓ, ఎఇఓల కు భూసార, నీటి విశ్లేషణ పరీక్షలపై శిక్షణా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి నాగ మణెమ్మ, గొల్లపూడి భూసార కేంద్ర ఎడిఎ పద్మజ పాల్గొన్నారు.

గంజాయి లిక్విడ్ ఆయిల్ పట్టివేత

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి లిక్విడ్ ఆయిల్ పట్టుబడినట్లు తెలిసింది. ఈ విషయాన్ని స్థానిక పోలీసులు బయటకు రానీయకుండా గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం...బాలాజి నగర్ డిటిడిసి కొరియర్ ద్వారా గంజాయి లిక్విడ్ ఆయిల్‌ను తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిసింది. మొత్తం ఆరు లీటర్ల గంజాయి లిక్విడ్ స్వాధీనంచేసుకొని , దర్యాప్తు చేస్తున్నారు. సుమారు దీని విలువ రూ. 20 లక్షలకు పైగానే ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు.

ఆకుకూరల స్టాల్ ఏర్పాటు

ప్రజాశక్తి- గంపలగూడెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రైతులు వద్ద పండించిన ఆకుకూరలను స్పందన జరుగు ప్రతి సోమవారం రోజు తాసిల్దార్ కార్యాలయం ఎదుట స్టాల్సు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ టీ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ఇటువంటి ఆకుకూరలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని, వీటితోపాటు చిరుధాన్యాలను వ్యవసాయదారులు వినియోగించినట్లయితే మరింత ఆరోగ్యానికి అవకాశం ఉంటుందని తెలిపారు. గోంగూర, బచ్చలకూర, తోటకూర, కూరగాయలు అమ్మకం చేశారు. ఈ కార్యక్రమంలో జి విజయలక్ష్మి పాల్గొన్నారు.


పోలీస్‌స్టేషన్లో టెన్త్ ప్రశ్నాపత్రాలు

ప్రజాశక్తి-గంపలగూడెం: ఏప్రిల్ 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి సెట్ 1 పేపర్లు సోమవారం నాడు గంపలగూడెం చేరుకున్నాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో రూట్ ఆఫీసర్ బి సోమశేఖర్ నాయక్ పర్యవేక్షణలో డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, చీఫ్ సెక్రెటరీలు వచ్చిన పేపర్లను విభాగాలుగా విభజించి ఆయా ట్రంకు పెట్టెల్లో భద్రపరిచారు. ప్రశ్నాపత్రాల భద్రతలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. తదుపరి ఎప్పటికప్పుడు పరీక్ష తేదీ ఉదయం ఆయా సెంటర్లకు పంపనున్నట్లు రూట్ ఆఫీసర్ తెలిపారు. ఐదు సెంటర్లలో జరుగునున్న ఈ పరీక్షలకు 853 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు నాయక్ వివరించారు.



గంపలగూడెంలో...


తిరువూరులో...


మైలవరంలో...

రైతులకు నష్టపరిహారం కోరుతూ వినతులు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి 50 వేల రూపాయలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దారు ఎం.పాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మద్దిరెడ్డి మాధవరెడ్డి మాట్లాడుతూ మామిడి పంటకు పూత దశలోనే నల్లనల్లి, తామర పురుగు, తేనెమంచు లాంటి వాటి వలన మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎన్ని మందులు కొట్టినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. అలాగే ఈ మార్చి నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా మామిడికాయల నాణ్యత దెబ్బతిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బొల్లారెడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, జంగా వెంకటరెడ్డి, రామిరెడ్డి, ముప్పిడి లక్ష్మారెడ్డి, పెద్దవెంకటరెడ్డి, పాములపాటి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మైలవరం: ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన మామిడి, మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు వజ్రాల ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, నాయకులు రావు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-తిరువూరు: ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని ఏపి రైతు, కౌలు రైతుసంఘాల ఆధ్వర్యంలో బాధిత రైతులు తిరువూరు తహశీల్దార్ సురేష్‌బాబుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.ప్రభాకరరావు, ఎస్కే. భద్రం, జి.రామలింగం, వీరయ్య, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గంపలగూడెం: అకాల వర్షాలతో నష్టపోయిన మామిడి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పంటల రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి అధ్యక్షతన రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపుతోందని తెలిపారు. నాలుగు నెలల నాడు కొన్న ధాన్యానికి నేటికీ ప్రభుత్వం సొమ్ము చెల్లించలేదని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. దెబ్బతిన్న పంటలపై అధికారులు అంచనాలు తయారు చేసి ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు స్పందనలో తహసీల్దారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు వీరారెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, గుంటుపల్లి వీరభద్రం, మీసాల గోపి, రైతులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్


ప్రజాశక్తి-విజయవాడ: స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అధికారులకు సూచించారు.స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్వో కె. మోహన్‌కుమార్‌లు ప్రజల నుండి 107 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ రీ ఓపెన్ లేకుండా ప్రజల నుండి అందిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్జీల పరిష్కారంపై రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారన్నారు. అర్జీలు ఏ స్థాయిలోను రీ ఓపెన్ కాకుడదన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ఎక్కువ అర్జీలు నమోదు అవుతున్నాయని వీటిపై డివిజన్ మండల సచివాలయ స్థాయిలో వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోనే సమస్యలకు పరిష్కారం చూపడం పై అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. స్థానికంగానే సమస్యలకు పరిష్కారం చూపితే జిల్లా స్థాయిలో అర్జీలను సమర్పించే అవకాశం ఉండదన్నారు. స్పందనకు రెవెన్యూ శాఖ 39, పోలీస్ 17, యంఎయుడి 14, వైద్య 6, పంచాయతీరాజ్ 5, అటవీ 4, హౌసింగ్ 3, ఉపాధి కల్పన 3, విద్యా శాఖ2, మత్స్య శాఖ 2, గనులు భూగర్భ శాఖ 2, ఆర్అండ్‌బి 1, రవాణ 1, దేవదాయ 1, ఆర్‌డబ్ల్యుఎస్ 1, ఏపిఎస్‌పిడిసిఎల్ 1,ఐసిడిఎస్ 1, పశు సంవర్ధక శాఖ 1, రిజిస్ట్రార్ అండ్ స్టాంప్ 1, పౌర సరఫరా శాఖ 2 అర్జీలు నమోదయ్యాయని తెలిపారు.

హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ హుండీలను సోమవారం లెక్కించారు. హుండి కానుకల ద్వారా మొత్తం రూ.55,55,807 ఆదాయం సమకూరినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి లీలాకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కమిషనర్ వాసిరెడ్డి. భూపాల్, చైర్మన్ చెన్న కేశవరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వేదాద్రి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో సోమవారం దేవదాయ శాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు కెవి అనురాధ పర్యవేక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. నాగరాజు సమక్షంలో హుండీలు లెక్కించారు. మొత్తం రూ.28,32,257 యాత్రికులు హుండీల ద్వారా సమర్పించారు.

వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందించే డ్వాక్రా రుణాలకు వడ్డీ రాయితీ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ యస్ ఢిల్లీ రావు అన్నారు. స్థానిక ఓసీ క్లబ్ లో సోమవారం డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా మూడో విడత చెక్కును పంపిణీ చేశారు. ఏపిఎం భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్, నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావుతో కలిసి మాట్లాడారు. కంచికచర్ల మండలంలో 14670 మంది మహిళలకు 13 కోట్ల 38 లక్షల రూపాయలు వడ్డీ రాయితీ కింద డ్వాక్రా మహిళలు ఖాతాల్లోకి జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, తహశీల్దార్ వి రాజకుమారి, ఎంపిడిఒ కె బాల శంకరరావు, వైస్ ఎంపిపి వెలగలేటి మాధవి, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-రెడ్డిగూడెం: వైయస్సార్ ఆసరా పథకం మహిళల ఆర్థిక స్వావలంబనకు బాసటగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. వైయస్సార్ ఆసరా ఉత్సవాలలో భాగంగా రెడ్డిగూడెంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 1004 పొదుపు సంఘాలకు మూడో విడత నిధులను తాజాగా విడుదల చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ రామినేని దేవిప్రవణ్యదీస్వామినాయుడు, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, జెడ్పిటిసి సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి, సర్పంచి మల్లాది రాణి, మండల వైసిపి అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-నందిగామ: మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వెలుగు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా మూడో విడత వారోత్సవాల కార్యక్రమంలో మహిళలకు వైయస్సార్ ఆసరా చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, ఎంపీపీ అరిగెల సుందరమ్మ వైస్ ఎంపీపీ ఆకుల రంగ, ఎంపీడీవో శ్రీనివాసరావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మేరిమ్మ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-మైలవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన వైయస్సార్ ఆసరా ఉత్సవాలలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, సర్పంచ్ మంజు భార్గవి, ఎంపీపీ ప్రసన్న రాణి, జెడ్పిటిసి తిరుపతిరావు, ఎంపిటీసీ రహీం పాల్గొన్నారు. ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక గవర్నర్‌పేటలోని ఐవి ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ 155 గ్రూపులకు రూ.1.21 కోట్ల వైఎస్ఆర్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే అరండల్‌పేటలోని ఏపిజె అబ్దుల్‌కలామ్ ఉర్దూ మీడియం పాఠశాలలో చెక్కులను పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత, బాలిగోవింద్, బంకా శకుంతల, జోనల్ కమిషనర్ సృజన, సిడిఒ జగదీశ్వరి పాల్గొన్నారు.


కంచికచర్లలో...


రెడ్డిగూడెంలో...

'వాకర్స్' కృషి అభినందనీయం : ఎంఎల్ఎ


లైటింగ్ ను ప్రారంబిస్తున్న వంశీ


రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో లక్షలాది రూపాయలతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అమోఘమని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ పేర్కొన్నారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల క్రీడ మైదానంలో ఏర్పాటు చేసిన విద్యుత్ లైటింగ్‌ను ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే సొంత నిధులతో పాటు, దాతల నుండి, వాకర్స్ సభ్యుల నుండి సుమారు 13 లక్షల రూపాయలు సమీకరించి వాకింగ్ ట్రాక్ నిర్మాణం తో పాటు లైటింగ్ నిర్మాణం చేశామని మడుపల్లి బాలకష్ణ ఎమ్మెల్యే వంశీ దష్టికి తెచ్చారు. అలాగే వాకింగ్ ట్రాక్‌పై విద్యుత్ లైట్లను ఎంఎల్ఎ ప్రారంభించారు. జోనల్ సెక్రెటరీ కే ఎన్.బాబురావు, మాజీ అధ్యక్షులు ముక్కామల సుబ్బారావు, ఎంపీపీ అనగాని రవి పాల్గొన్నారు.

పలు అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

గన్నవరం రాయ నగర్‌లో 37 లక్షల తో ఏర్పాటు చేసిన తారు రోడ్లను వంశీ దగ్గర ఉండి పెద్దలు కంభంపాటి వెంకటేశ్వరరావు, పెద్దు వెంకటరత్నం చేతులమీదుగా ప్రారంభించారు. అంతకుముందు గన్నవరం కొనాయి చెరువు దగ్గర నుంచి అంగన్వాడీ కేంద్రం వరకు జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని ఆధ్వర్యంలో మంజూరు చేయించిన 25 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్డు ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్యనాగేశ్వరరావు , ఎంపీపీ అనగాని రవి , జడ్పీటీసీ కో ఆప్షన్ సభ్యులు ఎమ్ డి గౌసాని, జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి, పాల్గొన్నారు. అదేవిధంగా గన్నవరం మండలం గోపవరపు గూడెంలో లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే వంశీ ఆధ్వర్యంలో సర్పంచ్ నల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.


కరపత్రాలు పంచుతున్న సిఐటియు నాయకులు

బిజెపి ఓటమితోనే దేశానికి మనుగడ

ప్రజాశక్తి-గన్నవరం : బిజెపి ఓటమితోనే దేశానికి మునుగడ ఉంటుందని సిఐటియు జిల్లా నాయకులు బడుగు మరియదాసు అన్నారు. సోమవారం గన్నవరం మండలం బుద్ధవరంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మరియదాసు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగం పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజా సంపదకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాహరి, సుబ్బారావు, రామారావు, వెంకయ్య పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

నివేశనా స్థలాల సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఘంటసాల : తెలుగురావుపాలెం గ్రామంలో నివేశనా స్థలాలకు సంబంధించిన సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు మచిలీపట్నంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలుగురావు పాలెం గ్రామంలో నవరత్నాలు భాగంగా 91 మందికి ఇండ్ల స్థలాలను మంజూరు చేసి టోకెన్ నెంబర్ ఇచ్చారని, కానీ పొలము సంబంధించిన కుటుంబ సభ్యులు కోర్టులో వేయడం వలన ఇండ్ల స్థలాలు ఆగిపోయాయన్నారు. దాదాపు మూడు సంవత్సరములు అవుతున్నా సమస్య పరిష్కారం కాలేదని, గ్రామంలో అందరూ నిరుపేద కుటుంబ సభ్యులు ఉన్నారని, ఒక ఇంట్లో ఇద్దరు ముగ్గురు నలుగురు కూడా కాపురం చేస్తున్నారని, దానివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

నల్ల బ్యాడ్జీలతో వైద్య ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆకలి బాధకు భిక్షాటనే శరణ్యం అంటూ జిల్లా సర్వోజన ఆస్పత్రిలోని వైద్య ఉద్యోగులు, సిబ్బంది సోమవారం ఆందోళన బాట పట్టారు. 6 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిని సర్వోజన జిల్లా ఆస్పత్రిగా మార్పు చేసిన నుండి వైద్య ఉద్యోగులు, సిబ్బందికి జీతాలు అందలేదన్నారు. ఉన్నతాధికారుల నిరంకుశత్వం వల్లే జీతాలు రావటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల నుండి నిరసన తెలుపుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, సమస్యను పరిష్కరించి జీతాలు అందించాలని కోరారు. జీతాల సమస్య పరిష్కరించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


నిరసన వ్యక్తం చేస్తున్న వైద్య సిబ్బంది

పోస్టల్ యాప్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ హెడ్ పోస్ట్ ఆఫీస్ ను పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్ వివిఎస్ఎల్ నరసింహారావు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తపాలా కార్యాలయంలోని చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు, తపాలా జీవిత బీమాకు సంబంధించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాకు సంబంధించి యూట్యూబ్ ట్విట్టర్ ఫేస్బుక్ కుయాప్ ఇన్ స్టా గ్రామ్ లను ప్రజలు విరివిగా ఫాలో అయితే ఎన్నో విషయాలు తెలుసుకొని ఉపయోగించుకోవచ్చునని చెప్పారు. 2016 ముందు ఆధార్ తీయించుకున్న వారు తప్పక డాక్యుమెంట్ అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో హెడ్‌పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ పోస్టల్ యాప్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు పాల్గొని పోస్టల్ యాప్స్ ను సులువుగా ఉపయోగించుకునే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్డెంట్ టి నాగరాజు, ఇన్స్పెక్టర్ సాయి పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి పి వెంకటేశ్వరరావు, డి వి గోవర్ధన్‌రావు, హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీలంకమ్మ దేవస్థానానికి టివి బహూకరణ



ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో వేంచేసి ఉన్న శ్రీలంకమ్మ అమ్మవారి ఆలయానికి ఏవి ఆర్ విద్యాసంస్థల మాజీ డైరెక్టర్ కీర్తిశేషులు అలపర్తి గోపాలకష్ణ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉదయ్ కిరణ్ టిసిఎల్ 32 అంగుళాల టీవీని ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు కు ఈవో బి సీతారామయ్య సమక్షంలో అందజేశారు. టీవీతోపాటు రూ 4వేల ఖరీదు చేసే సిసి పుటేజీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాసం శ్రీనివాసరావు అలపర్తి వెంకటరమణ ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీలంకమ్మ అమ్మవారి ఆలయ ఉండి లెక్కింపు కార్యక్రమం సోమవారం మచిలీపట్నం డివిజన్ ఆలయాల తనిఖీ అధికారి కే శ్రీనివాసరావు సమక్షంలో గత ఐదు నెలలకు సంబంధించిన ఆదాయాన్ని లెక్కించగా రూ 4,45,909 ఆదాయం లభించినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి పి సీతారామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు, చల్లపల్లి గ్రూప్ దేవాలయాల కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొని లెక్కింపును పరిశీలించారు.

28 నుంచి అంతర్ కళాశాలల క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఎస్ఆర్ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 28, 29 తేదీలలో సెంట్రల్ జోన్ అంతర కళాశాలల టోర్నమెంట్-2023 క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివిఎస్ఆర్వి ప్రసాద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, మరియు బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంట్రల్ జోన్ పోటీలకు విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లా నుండి సుమారుగా 2110 మంది విద్యార్థులు, రాష్ట్ర నలుమూలల నుండి వివిధ స్థాయిల్లో బ్యాచ్ రిఫరీలుగా వ్యవహరించుటకు సుమారు



60 మంది ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొంటారని తెలిపారు.



'పది' విద్యార్థులకు అట్టలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఏప్రిల్ మూడో తేదీన పదో తరగతి పరీక్షల ప్రారంభం కానున్న నేపథ్యంలో కొడాలి జడ్పీ హైస్కూల్ కు చెందిన 21 మంది విద్యార్థులకు జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోన రాజశేఖర్ ఆర్థిక సహకారంతో పరీక్షల్లో విజయం సాధించాలని కోరుతూ ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు సోమవారం స్కూల్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోన రామ్మోహన్, హెచ్ఎం మురళీకష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరో రెవెన్యూ కార్యాలయం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : నూతనంగా మచిలీపట్నం రెవెన్యూ మండల కార్యాలయాన్ని సౌత్, నార్త్ మండల కార్యాలయాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్నీ సమర్థిస్తూ మరో మండల కార్యాలయము ఏర్పాటు చేయాలనీ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులూ జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులూ మాట్లాడుతూ మచిలీపట్నంను సౌత్, నార్త్ మండలాలుగా విభజిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసి అభ్యంతరాలు కోరారని, మచిలీపట్నం మండలంను విభజించి మండలాలు పెంచడాన్ని తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తోందని, అయితే సౌత్, నార్త్ మండల ఆఫీసులు కూడా తాళ్లపాలెం, చిన్నాపురంలో ఏర్పాటు చేయాలని దాంతోపాటుగా మునిసిపాలిటీని సెంట్రల్ మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పార్లమెంట్ రైతు అధ్యక్షులు ఇలియాస్ పాషా, మాజీ వైస్ చైర్మన్ కాశీవిశ్వనాథ్, మాజీ కౌన్సిలర్ బొద్దు నాగరాజు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

'చలో ఢిల్లీ' జయప్రదం కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి-చందర్లపాడు: ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చందర్లపాడు సెంటర్‌లో గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ హుస్సేన్, సిఐటియు నాయకులు వేల్పుల ఏసోబు, తోటరామారావు, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఎ.కొండూరు:** చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో చీమలపాడు గ్రామంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ, కరపత్రాలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. శివనాగరాణి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చినాక ప్రజా సంపదనంతా కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి పానెం ఆనందరావు, రైతుసంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు రామకృష్ణ, టి విజయలక్ష్మి, గోపిరాజు, సోములు, యోహాను, మరియమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామలో వాల్ పోస్టర్లను సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్, సలికేటి నరేష్, పి.మాణిక్యం, పిచ్చయ్య, నథనియేలు, గరికపాటి ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ చేసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, న్యాయవాది ఆర్ రమేష్, సిఐటియు మండల అధ్యక్షులు ఆర్వి పుష్పకుమారి, మండల ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్, పత్తిపాటి జ్యోతి, రావుల సుబ్బారావు, సిహెచ్ సుబ్బారెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం యాదవ్ బజార్‌లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు నరసింహారావు, మల్లయ్య, తిరుపతిరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడరూరల్:** గ్రామపంచాయతీ కార్మికులకు రూ.20 వేలు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్లపూడి గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పియఫ్ , ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. ఏప్రిల్ 5 ఛలో ఢిల్లీ క్యాంపెయిన్ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగం సంస్థలు పరిరక్షణ, కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు నిత్యావసరాల ధరలు తగ్గించాలని, రైతాంగం కు మద్దతు ధరలు చట్టం తేవాలని, రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని , మోటారు రవాణా సవరణ చట్టం రద్దు చేయాలని కోరుతూ ఏప్రిల్ 5 ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విజయవాడ మండల కార్యదర్శి టి.నరసింహారావు, యుటీఎఫ్ నాయకులు సంజీవరెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయి మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి రాము, చిర్రా ప్రసాద్, సిహెచ్ కృష్ణ, బజార్, రమణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** పటమట ఈ సేవా సెంటర్ వద్ద భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నగర అధ్యక్షులు వి.బి.రాజు, నాయకులు హరికృష్ణ, వి.శ్రీను, బి.శ్రీను, అప్పలనాయుడు పాల్గొన్నారు.


నందిగామలో...


ఎ.కొండూరులో...


విజయవాడ పటమటలో...


వత్సవాయిలో...


1 నుంచి నున్న పేరంటాలమ్మ తిరునాళ్ల

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: నున్నలో వేంచేసి ఉన్న శ్రీ పేరంటాలమ్మ తిరునాళ్లు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 5 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపింది. 1న మానుపూజ, 2న మోహిని భస్మాసుర నాటక ప్రదర్శన, 3న భజన, 4న అంకమ్మతల్లి జీవిత చరిత్ర ఆలపించుట, పంబళ్ల వారిచే పోటుగొర్రె కార్యక్రమం, రేడియంట్ హైస్కూల్ స్టూడెంట్స్ వారిచే కోలాటం, 5న శ్రీ నాగమ్మ- రామిరెడ్డి పేరంటాలమ్మ గుడి దగ్గర నుండి అమ్మవారికి పసుపు బండి, బోనాలు సమర్పించుట, సాయంత్రం సిడిబండి ఊరేగింపు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



జగ్గయ్యపేట కమిషనర్‌గా నాగమల్లేశ్వరరావు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో సోమవారం నూతన కమిషనర్‌గా చదవోలు నాగమల్లేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగమల్లేశ్వరరావుకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జగయ్యపేట పట్టణ అభివృద్ధిలో సహకారం అందించాలని కోరారు.



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 5వ వార్డులో సోమవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, వార్డు నాయకులు సవరం సత్యనారయణ, పసుపులేటి శేషు, కడియాల శ్రీవాణి, దాసరి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ ఖండన

ప్రజాశక్తి-నందిగామ: లింగాలపాడు బిసి కాలనీలో అధికారులు ఎటువంటి ముందుస్తు సమాచారం ఇవ్వకుండా ఆక్రమణలను తొలగించి తొమ్మిది కుటుంబాల వారిని నిరాశ్రయులను చేశారని సోషల్ మీడియాలో వచ్చిన వార్త అవాస్తవమని నందిగామ తహశీల్ధార్ నరసింహారావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లింగాలపాడు గ్రామంలోని రీ సర్వే నెంబరు 54-3లో 51 సెంట్ల గ్రామపంచాయతీకు చెందిన ప్రభుత్వ భూమిని నవరత్నాలు పేదలందరికి ఇళ్ల కార్యక్రమంలో భాగంగా అదే గ్రామానికి చెందిన అర్హులైన 15 మంది లబ్దిదారులకు ఇంటిపట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఈ స్థలం తమదేనంటూ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, ఇతర గ్రామము నుండి వలస వచ్చిన ఒక వ్యక్తి సిమెంట్ పోల్స్, రేకులు వేయడంతో వాటిని తొలగించినట్లు చెప్పారు. అధికారులు నిబంధనలు అనుసరించే విధులు నిర్వర్తించారని తెలిపారు.

ప్రపంచ రంగస్థల దినోత్సవం

ప్రజాశక్తి-చందర్లపాడు: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా గుర్రం జాషువా కళాపీఠం ఆధ్వర్యంలో కళాపీఠం కార్యాలయంలో అధ్యక్షులు దొండపాటి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధానకార్యదర్శి కస్తాల దుర్గారావు మాట్లాడారు. అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, కళాకారులపైన, ప్రజలపైన ఉందని అన్నారు. అలాగే అర్హులైన వారికి నిబంధనలు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని, వృత్తికళాకారులకు దేవాలయాల్లో ప్రదర్శనలకు అవకాశం కల్పించాలని, సాంస్కృతిక శాఖనుండి నిధులు కేటాయించి ప్రదర్శనలు మంజూరు చేసి కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం సభ్యులు కస్తాల ఆనందరావు, పులి రామారావు, సంగం రవి, మునిగోటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-తిరువూరు: రోలుపడి గ్రామ సచివాలయంలో వైఎస్సార్ కంటి వెలుగు ప్రోగ్రాంలో భాగంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు సోమవారం కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తామని డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముండ్లపాటి కాంతమ్మ, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బండి సుజాత, ముష్టికుంట్ల సొసైటీ అధ్యక్షులు బండి రవి, నాయకులు ముండ్లపాటి వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి పాల్గొన్నారు.

సిఎస్ఐ మిషన్ ద్వారా వైద్య సేవలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో నూతనంగా సిఎస్ఐ మిషన్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం హర్షనీయమని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. సోమవారం సిఎస్ఐ మిషనరీ హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ అభివద్ధిలో భాగంగా 30 పడకల హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సేవలను అందించేందుకు ముందుకు వచ్చిన సిఎస్ఐ వారికి ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. జర్మనీ వారి సహకారం మద్రాసులోని రాయవెల్లూరు సీఎం సి హాస్పిటల్ వారి స్పాన్సర్షిప్ తో అత్యాధునిక వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ థామస్ సిఎస్ఐ టౌన్ చర్చ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.కనకరాజు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, సిఎస్ఐ డీసీ రాజు, ప్యారిస్ కమిటీ ప్రతినిధులు పి.జె ఇమాన్యుల్, ఎం.వి దేవరాజు, కనపర్తి ప్రభాకర్, టీచర్స్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు శెట్టి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



ఎన్‌టిటిపిఎస్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

సిఐటియు కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్‌టిటిపియస్‌లో ప్రమాదాల నివారణకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రచురించిన కరపత్రాన్ని సోమవారం కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ ఎన్‌టిటిపియస్‌లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, రక్షణ సదుపాయాలు, పనిముట్లపై ఆడిట్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ గ్రాడ్యూటీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు అమలు కోసం కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఇటీవల ఎన్‌టిటిపియస్ 5వ స్టేజీలో పనిచేస్తున్న జితేంద్ర, చోటుసింగ్ లిఫ్ట్ ప్రమాదంలో మరణించారన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే కార్మికులు మృతిచెందారని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలకు బాధ్యత ఎన్‌టిటిపియస్ యాజమాన్యం తీసుకోవాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసుదేవన్, కొండలరావు, బాబ్జీ, పాపయ్య, అప్పారావు, రాజు, కృపారావు పాల్గొన్నారు.



'కుట్ర రాజకీయాలకు చంద్రబాబు ఆద్యుడు'

ప్రజాశక్తి-భవానీపురం: కుట్ర రాజకీయాలు చేయడంలో చంద్రబాబునాయుడు ఆధ్యుడని వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నలుగురు వైఎస్సార్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయించుకోవడం చంద్రబాబు స్వార్థరాజకీయాలకు, తన దివాళా కోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రజలు టిడిపిని భూస్థాపితం చేయడానికీ సిద్ధంగా ఉన్నారని విమర్శించారు.

57వ డివిజన్లో ఎంఎల్‌ఎ విష్ణు పర్యటన

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు పరుస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సోమవారం 57వ డివిజన్ 233 వ వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇసరపు దేవీ రాజారమేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అమరావతి కాలనీలో విస్తతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నకేశవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి, బాల, ప్రేమ్ కుమార్, మీసాల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బకాయిల విడుదలకు రైతుల వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : అప్పులు చేసి సాగు చేస్తే నేటికీ ధాన్యం బకాయి డబ్బులు ప్రభుత్వం విడుదల చేయలేదని అవనిగడ్డ నియోజకవర్గంలోని చల్లపల్లి, ఘంటసాల మండలాల్లోని గ్రామాల రైతులు స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాగేశ్వరరావు, బాలగంగాధర్ తిలక్, శ్రీనివాస్ గోపాలకష్ణ ,ఆయా మండలాల గ్రామాల్లోని రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం ఇవ్వాలి : రైతు సంఘం

ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పొగాకు, మిర్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండలంతో పాటు చుట్టుపక్క ప్రాంతాల్లో పొగాకు, మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులందరికీ నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరీ శెట్టి నాగేశ్వరరావు, మండల రైతులు టీ వేణు ,సాంబశివరావులు ఉన్నారు.

దెబ్బతిన్న మినుమపంటకు ఎకరాకు 15 వేలు పంటనష్టపరిహారం చెల్లించాలి :టిడిపి రైతు విభాగం నాయకులు

అకాల వర్షానికి దెబ్బతిన్న మినుమపంటను 15 వేలు పంటనష్టపరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మాజీ మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, మాజీ వైస్ చైర్మన్ కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



జెసికి సమస్యలు వివరిస్తున్న రైతులు

గంజాయి నియంత్రణలో ప్రభుత్వం విఫలం : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సాగుకు వైసీపీ నేతలు ప్రోత్సహిస్తున్నారని అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఊరూరా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆరోపించారు. సోమవారం ఆయన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. చివరకు పరమ పుణ్యక్షేత్రమైన తిరుమలలో కూడా గంజాయి లభ్యమవుతుందంటే ప్రభుత్వ ప్రోత్సాహం లేకుండా సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. అవనిగడ్డ నియోజక వర్గంలో సైతం గ్రామ గ్రామాన గంజాయి లభ్యమవడం విచారకరమనిచ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడవలసిన యువతరం గంజాయి డ్రగ్స్ లోకి బానిసలు అవ్వడం ఆందోళనకరమన్నారు. ఇప్పటికైనా సమాజం మేల్కొని గంజాయి డ్రగ్స్ వాడకంపై పోరాటానికి సిద్ధం కావాలని బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు



చెక్కు అందజేస్తున్న ఎంపీపీ అనగాని రవి

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : ఆసరా పథకం కింద గన్నవరం మండలంలో 1604 డ్వాక్రా గ్రూపులకు రూ.15.20 కోట్ల రూపాయల చెక్కును సోమవారంమండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి చేతుల మీదుగా డ్వాక్రా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్వాక్రా సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందన్నారు. వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, జెడ్పిటిసి ఏఈ రాణి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు గౌసాని, మండల సమైక్య అధ్యక్షులు సుశీల ఏసుబాబు పాల్గొన్నారు.

అచ్చన్న మృతి కేసు నిందితులను శిక్షించాలి : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : జగన్ ప్రభుత్వంలో దళితులకు రక్షణలేకుండా పోయిందని దళిత నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గుడివాడ బైపాస్ రోడ్డులోని టీడిపి సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కడప జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి అచ్చన్న హత్య ప్రభుత్వం చేసిన హత్య అన్నారు. అచ్చన్న కనబడటంలేదని ఆయన కుమారుడు ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోక పోవటాన్ని నాయకులు తప్పుపట్టారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని పునరుద్ఘాటించారు. అచ్చన్న మతిపై విచారణ నిర్వహించి ఆయన మతికి కారణం అయిన ప్రతి ఒక్కరిని ఖఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకరంపాడు సర్పంచ్ కైలే సుబ్బరావు, రుద్రపాక సర్పంచ్ జంగం రాజు, దళిత సంఘాల నాయకులు జోన్స్, అందుగుల ఏసుపాదం, బట్టు వెంకయ్య, నాయకులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

స్త్రీ, పురుషుల నిష్పత్తిలో అసమానతలను తొలగించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : స్త్రీ, పురుష నిష్పత్తిలో అసమానతులను తొలగించాలని బందరు బస్ డిపో మేనేజర్ టి పెద్ది రాజు అన్నారు. పుట్టబోయే బిడ్డ ఆడా, మగ అని అడిగితే అది చట్టరీత్యా నేరం. దీని ప్రచార కార్యక్రమంలో భాగంగా పిసిపిఎన్డిటి చట్టంపై పోస్టర్లను రూపొందించి సోమవారం బందరు డిపోలోని పల్లె వెలుగు బస్సులకు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, చేయించుకున్నా, ప్రోత్సహించినా పిసిపిఎన్డిటి యాక్టు ప్రకారం శిక్షార్హులన్నారు. స్త్రీ , పురుషులు సమానమని సమాజంలో పురుషులతో పాటు స్త్రీలకు కూడా సమాన ప్రాధాన్యత ఉందన్నారు. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పిడిడి జేమ్స్, కార్యాలయ పర్యవేక్షకుడు కె కుమార్ స్వామి, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టీ రాము, ఆరోగ్య, విద్య విస్తరణాధికారి బి రాజేంద్ర, డిఎంహెచ్ఓ సిబ్బంది శివసాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి సిద్ధం : ఎస్పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : సమాజంలో అనునిత్యం ఎదురవుతున్న సమస్యలతో కంగిపోకుండా ఫిర్యాదు చేయాలని, చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ చేసి పరిష్కారానికి జిల్లా పోలీస్ ఎల్లవేళలా సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు ఎస్పీ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి సహాయం కోసం పోలీసుని ఆశ్రయిస్తారని, సహానుభూతిని ప్రదర్శిస్తూ, న్యాయ పరిధిలో పరిష్కారం అందించేలా పోలీస్ అధికారులు కషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే ఫిర్యాదుదారుల కొరకు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

స్పందనలో కొన్ని ఫిర్యాదులు:

గుడివాడలో నివాసముంటున్న సరితకు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం నిమిత్తం రూ 5 లక్షలు బంధువులలో ఒక వ్యక్తికి ఇచ్చి మోసపోయామని న్యాయం చేయమని ఫిర్యాదు చేసింది. వివాహమైన ప్రారంభంలో తన భర్త సక్రమంగానే చూసుకున్నాడని అయితే అత్తమామల చెప్పుడు మాటలు, ప్రలోభానికిలోనై మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని న్యాయం చేయాలని పమిడిముక్కల నుండి నిర్మల ఫిర్యాదు చేసింది. అవనిగడ్డకు చెందిన నాగేశ్వరరావు అదే గ్రామానికి చెందిన చిట్టీల నిర్వాహకుడి వద్ద చిట్టీ కడుతూ డబ్బులు దాచుకున్నాడు. అయితే తన పేరు మీద చిట్టి వచ్చినప్పటికీ డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు చేశాడు. బంటుమిల్లిలోని సురేష్ తన నివాస స్థలంలో ఒక గదిని నిర్మించుకునే క్రమంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు దాడులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు చేశాడు.



సమస్యలు వింటున్న ఎస్‌పి జాషువా



మొవ్వ బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా కొడాలి మురళీ ఏకగ్రీవం

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా చల్లపల్లికి చెందిన ప్రముఖ న్యాయవాది కొడాలి మురళీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గతంలో అవనిగడ్డ, మొవ్వ న్యాయస్దానాలలో ఏజిపిగా సేవలందించారు.ప్రత్యక్ష ఎన్నికలలో ఎంపిటిసిగా చల్లపల్లి ఒకటవ సిగ్మెంట్ నుండి గెలుపొందిన మురళి గ్రామ అభివద్ధిలో అప్పటి సర్పంచ్ సజ్జా వెంకటేశ్వరరావుతో కలిసి తన వంతు సేవలందిచారు. బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా కొడాలి మురళితో పాటు ఉపాధ్యక్షులుగా యార్లగడ్డ పూర్ణ మల్లిఖార్జున ప్రసాద్,ప్రదాన కార్యదర్శిగా గొరిపర్తి శ్రీనివాసరావు,కార్యదర్శిగా కుంపటి ప్రసాద్, కోశాధికారిగా యార్లగడ్డ చిన్నారావు ,లైబ్రరీ కార్యదర్శిగా బండి బసవేశ్వర రావు, ఇసి సభ్యులుగా కె.రామ చంద్రరావు, కె.మోహన వెంకట సుబ్రహ్మణ్యం ,ఎ.దైవకప ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. .పిల్లి వెంకటప్పయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన కొడాలి మురళితో పాటు కార్యవర్గ సభ్యులను పలువురు న్యాయవాదులు అభినందించారు.



వేణుగోపాలస్వామి దేవస్థానం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పమిడిముక్కల : మతం మానవత్వాన్ని పెంచా లని పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని అయినం పూడి గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివద్ధికి గ్రామాల్లో మంచి కార్యక్రమాలు జరగడానికి గుళ్ళు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ కుమార్ రాజా, కొనగల బుల్లయ్య, జనసేన పామర్రు ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, మండల అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, పమిడిముక్కల మండల అధ్యక్షులు కొనమం చిలి మహేష్, గంధ్యాల సీతారామయ్య, ఏనుగు మస్తాన్‌రావు, చంద్రపాల్, కోటేశ్వరావు, సుభాష్ చంద్రబోస్, బొల్లా సాంబశి వరావు, ముల్లపూడి గ్రామ సర్పంచ్ పక్కాల అంజిబాబు పాల్గొన్నారు.

జై భీమ్ దీక్షాధారణను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కోడూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృష్ణాజిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో 200 మంది యువతతో జై భీమ్ దీక్షాధారణ కార్యక్రమం అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామంలో ఏప్రిల్ 1న నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి జై భీమ్ దీక్ష కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర డిసిపి మోకా సత్తిబాబు వస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని బిఆర్ అంబేద్కర్ అభిమానులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆరె కిరన్, అశోక్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ధాన్యం రైతు దైన్యం

సమీపంలోని వేంపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (పిఎసిఎస్) నుంచి రూ.60 వేలు రుణం తీసుకున్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీలోపు అసలు, వడ్డీ కలిపి రూ.67 వేలు కట్టాలని, లేకపోతే చట్టప్రకారం వసూలుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ సదరు రైతుకు పిఎసిఎస్ అధికారులు నోటీసులు పంపారు. గడువులోపు రుణం చెల్లించకుంటే ప్రభుత్వం మంజూరు చేసే 25 పైసల వడ్డీ రాయితీని కూడా కోల్పోవాల్సి వస్తుంది. తీసుకున్న రుణానికి జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఈఒక్క రైతు సమస్య మాత్రమే కాదు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తయిందనే కారణంతో సేకరణ నిలిపివేసిన తర్వాత జిల్లాలో 65 వేల టన్నుల ధాన్యం ఆఫ్‌లైన్లో మిల్లులకు వెళ్లాయి. కానీ వీటికి డబ్బులు ఎప్పుడు వస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆన్‌లైన్ ఎప్పుడు చేస్తారో ?

ఆన్‌లైన్లో ధాన్యం అమ్మిన తర్వాత 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఆన్‌లైన్ చేసిన వేలాది మంది రైతులకు సంబంధించిన ధాన్యం డబ్బులు 35 రోజులైనా వారి ఖాతాల్లో జమ కాలేదు. ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు విడుదల కావాల్సి ఉంది. అంతేగాక ఆఫ్‌లైన్లో తోలిన ధాన్యాన్ని ఆన్‌లైన్ ఎప్పటికి పూర్తి చేస్తారో తెలియడంలేదు. మార్చి 31వ తేదీ వరకు మాత్రమే ఆర్‌బికెల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందని వ్యవసాయ అధికారులు చెప్పడం ఆందోళన కలిగిస్తోంది.

శిథిలావస్థలో వంతెనలు

పోలరాజ్ కాల్వపై రూ.4.50 కోట్లతో, సిద్ధాంతం- పెదయడ్లగాడి రోడ్డులో కాల్వపై రూ.3 కోట్లతో మొత్తం రెండు వంతెనలకు రూ.7.50 కోట్లు అవసరమని పేర్కొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో మొవ్వ- ఘంటసాల రోడ్డులో భీమనదిపై రూ.2 కోట్లతో, మొవ్వ-ఘంటసాల వయా పెద్దముత్తేవి రోడ్డు గుండేరు డ్రైన్‌పై రూ.5 కోట్లతో, ఎకె రోడ్డు-లింగారెడ్డిపాలెం రోడ్డులో రత్నకోడు డ్రైన్‌పై రూ.రూ. 3 కోట్లతో, గుడివాడ-చల్లపల్లి- కొత్తపాలెం రోడ్డులో గుండేరు డ్రైన్‌పై రూ.2.50 కోట్లు, రామానగరం- నడకుదురు రోడ్డులో హెచ్ఎల్‌బి డ్రైన్‌పై రూ.3.50 కోట్లు అవసరమవుతాయని ప్రతిపాదించారు. ఈ నియోజకవర్గంలో మొత్తం ఐదు వంతెనలకు రూ.16 కోట్లు, పెడన నియోజకవర్గంలో వడ్లమన్నాడు- పెదలంక రోడ్డులో రూ.2.50 కోట్లు, సింగరాయపాలెం-బంటుమిల్లి స్టేట్ హైవేపై రూ.2.50 కోట్లతో రెండు వంతెనల పునర్నిర్మాణానికి రూ.5 కోట్లతో ప్రతిపాదనలు పంపారు.

పొంచి ఉన్న ప్రమాదం

మొవ్వ, మోపిదేవి మండలాల్లో గతంలో రెండు వంతెనలు కూలిపోయాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ముదినేపల్లి మండలంలో వంతెన కుప్పకూలడంతో ఓ లారీ ప్రమాదానికి గురైంది. ఇలా శిథిలావస్థకు చేరిన వంతెనలు ఆకస్మికంగా కుప్పకూలుతున్నాయి. ఈ పరిస్థితుల్లో శిథిలావస్థకు చేరిన వంతెనలపై ప్రయాణం ప్రమాదంగా మారిందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

మామిడి వర్షార్పణం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు చెబుతున్నారు. కానీ నాణ్యత సరిగా లేని కారణంగా ధరలు కూడా గతేడాది కంటే తక్కువుగా పలుకుతున్నాయి. దీంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు వచ్చి వాలుతున్నారు. తక్కువ ధరలకు పండ్లను కొనుగోలు చేసేందుకు ఢిల్లీ, యుపి వంటి ప్రాంతాల నుంచి వ్యాపారులు వస్తున్నారు. గతేడాది ఏప్రిల్‌లో టన్ను చిన్న రసాలు మామిడి పండ్ల ధరలు రూ.45 వేలు వరకు పలికింది. కానీ నాణ్యత లేని కారణంగా ఈ సంవత్సరం రూ.22వేలు మాత్రమే ధర పలుకుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఎకరాకు సుమారు రూ.50 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. ఈ నేపథ్యంలో పెట్టిన ఖర్చులైనా వస్తాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

నా పేరు పీటా శ్రీ వెంకటలక్ష్మి తండ్రి మాణిక్యాల రావు, డోర్ నెంబర్ 8-182, గ్రామం పెద్ద అవుటపల్లి, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా. అను నేను 20-03-2023న నా కుటుంబ సభ్యులతో కలిసి వేరే ఇంట్లోకి ఇల్లు మారుతూ సామాగ్రి తరలించే సమయంలో నాకు చెందిన డిగ్రీ బి.ఏ ఓ.డి ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది. ఓడి రిజిస్టర్ నెంబర్. **C14BA016101.** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ. ఈ ఒరిజినల్ సర్టిఫికెట్ ఎవరికైనా దొరికిన ఎడల ఈ కింది ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాము.

ఇట్లు
పీటా శ్రీ వెంకటలక్ష్మి,
పెద అవుటపల్లి,
సెల్ నెంబర్ : **9381446646**

CHANGE OF NAME

I, KAKARALA SOWMYA (Old Name) Resident of D.No. 22-33/4, Sai Puram Colony, Gollapudi, NTR Dist, Andhrapradesh-521225. My Name has been changed to **KAKARLA SOWMYA** Hereafter my name is known as **KAKARLA SOWMYA.**

CHANGE OF NAME

I, THODETI SREENIVASA RAO (Old Name), Resident of 2-47, Sri Rangapuram, Sri Rangapuram, Krishna, Andhrapradesh-521250. My Name has been changed to **TODETI SRINIVASARAO (New Name)** Hereafter my name is known as **TODETI SRINIVASARAO.**

గ్రామ పంచాయతి కార్యాలయము, గుర్విందగుంట

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. /2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, గుర్విందగుంట గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 29-3-2023 వ తేదీ బుధవారం ఉదయం 11.00గం.ల నుండి 12.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 01.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకము మోటారు ఆపరేటర్ పనులకు & పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం|| దుంగా కోటేశ్వరమ్మ
సర్పంచ్
గ్రామపంచాయతీ, గుర్విందగుంట

సం|| డి.సిహెచ్.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గుర్విందగుంట

గ్రామ పంచాయతి కార్యాలయము, జమీదింటకుర్రు

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. /2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, జమీదింటకుర్రు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 29-3-2023 వ తేదీ బుధవారం ఉదయం 11.00 గం.ల నుండి 12.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 01.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకము మోటారు ఆపరేటర్ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు హెల్పర్‌తో కలిపి -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం|| పునుకొల్లు శివరామప్రసాద్
సర్పంచ్
గ్రామపంచాయతీ, జమీదింటకుర్రు

సం|| డి.సిహెచ్.శ్రీనివాసరావు,
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, జమీదింటకుర్రు

గ్రామ పంచాయతి కార్యాలయము, బొమ్ములూరు

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 14/2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామపంచాయతీనందు ఈ దిగువ నుదహరించిన కాంట్రాక్టు పనులు చేయుటకు ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలం పనిచేయుటకుగాను ది. 31-03-2023వ తేదీన ఉదయం 10-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు ఉదయం 12-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని వివరము	వ్యక్తులు	టెండరు పని కాలము	ధరావత్తు రూ.
1.	స్వీపర్లు మరియు పారిశుధ్య పనులు	06	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	రక్షిత మంచినీటి సరఫరా పథకం	04	,,	రూ.1000/-
3.	ఫిట్టరు పనులు	01	,,	రూ.1000/-
4.	ఎలక్ట్రీషియన్ నిర్వహణ	01	,,	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ ఆర్థిక స్థితిని బట్టి పేమెంట్ ఇవ్వబడును.

సం|| కాటూరు విజయభాస్కర్
సర్పంచ్
గ్రామపంచాయతీ, బొమ్ములూరు

సం|| శ్రీ సి.వి.ఎల్.ఎస్.ఆర్.వి.ప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, బొమ్ములూరు

నగర పంచాయతీ కార్యాలయము, తిరువూరు

ఆర్.ఓ.సి. నెం. 08/2010/ఎ1 **తేది: 25-03-2023**

బహిరంగ వేలం నోటీసు

తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 2023-24 సం||నకు సెంద్రీ మార్కెట్టు, ఆర్‌టిసి షాపింగ్ కాంప్లెక్స్ మరియు సుంకర వీరభద్రరావు కాంప్లెక్స్‌లకు సంబంధించి ది. 29-03-2023న సాయంత్రం 04-00 గం.లకు నగరపంచాయతీ కార్యాలయము ఆవరణలో బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వబడును. సదరు బహిరంగ వేలంలో పాల్గొనువారు ముందుగా ఈ దిగువ నుదహరించిన విధముగా గజిట్ నోటిఫికేషను షరతులకు లోబడి వేలం పాటల యందు పాల్గొనవచ్చును. మరియు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు సంబంధిత గుమస్తా నుండి తగు సమాచారం తెలుసుకొనవచ్చును.

వ.నెం.	గుత్త వివరము	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ	వేలము కాలంలో ముందుగా చెల్లించవలసిన ధరావత్తు రూ.	వేలం కాలములో ముందుగా ఉడ్పు ఛార్జీలు నిమిత్తం చెల్లించవలెను.	గుత్తకాల పరిమిత్తి
1.	సంద్రీ మార్కెట్టు	2,00,000	25,000-00	-	ది.01-4-2023 నుండి ది.31-3-2024 వరకు
2.	ఆర్‌టిసి షాపింగ్ కాంప్లెక్స్ (షాప్ నెం.9)	1,00,000	10,000-00	-	ది.01-4-2023 నుండి ది.31-3-2024 వరకు
3.	సుంకర వీరభద్రరావు షాపింగ్ కాంప్లెక్స్ (షాపు నెం.1, 2)	1,00,000	10,000-00	-	ది.01-4-2023 నుండి ది.31-3-2024 వరకు

గమనిక:- వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందస్తుగా రూ.100/- స్టాంపు పేపరును సమర్పించి వేలం పాటలో పాల్గొనవలెను.

సం|| XXXXXXX
కమీషనరు,
తిరువూరు నగరపంచాయతీ.

గ్రామ పంచాయతి కార్యాలయము, మహేశ్వరపురం

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. /2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, మహేశ్వరపురం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 29-3-2023 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 02.00గం.ల నుండి 03.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 04.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకము మోటారు ఆపరేటర్ పనులకు & పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం|| జువ్వనపూడి రాజు
సర్పంచ్
గ్రామపంచాయతీ, మహేశ్వరపురం

సం|| డి.సిహెచ్.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మహేశ్వరపురం

గ్రామ పంచాయతి కార్యాలయము, రావులపాడు

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. /2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, రావులపాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 29-3-2023 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 02.00 గం.ల నుండి 03.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 04.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకము మోటారు ఆపరేటర్ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు హెల్పర్‌తో కలిపి -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం||గోళ్ళ సోమేశ్వరరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, రావులపాడు

సం|| డి.సిహెచ్.శ్రీనివాసరావు,
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, రావులపాడు

గ్రామ పంచాయతి కార్యాలయము, భూషణగుళ్ళ

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. /2023 **తేది:27-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, భూషణగుళ్ళ గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 29-3-2023 వ తేదీ బుధవారం ఉదయం 10.00 గం.ల నుండి 11.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 12.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకము మోటారు ఆపరేటర్ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు హెల్పర్‌తో కలిపి -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం|| వి.నాగభూషణం
సర్పంచ్
గ్రామపంచాయతీ, భూషణగుళ్ళ

సం|| డి.సిహెచ్.శ్రీనివాసరావు,
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, భూషణగుళ్ళ

చౌకబారు విమర్శలు మానుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుపై టిడిపి నాయకులు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ చౌకబారు విమర్శలు మానుకోవాలని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య హితవు పలికారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద ఎస్సీ సెల్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల మాడ రోడ్డు ప్రమాద బాధితుల సమస్య, ఉండవల్లి శ్రీదేవికి సంబంధించిన అంశాలపై టిడిపి నాయకులు ఆరోపణలను బసవయ్య తిప్పి కొట్టారు. 2016లో పుష్కరాల సందర్భంగా అవనిగడ్డ-కోడూరు రోడ్డు ఎవరు వేశారు... దానిలోని నాణ్యత ప్రమాణాలు ఏమిటో ఎందుకు ఈ విధంగా రోడ్డు తయారైందో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. అదేవిధంగా చింతలమడ బాధితులకు సంబంధించి సంఘటన జరిగిన వెంటనే బాధితులను ఆదుకొని మతుల కుటుంబాలకు రూ పదివేల చొప్పున సహాయం చేయడంతో పాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం ఎమ్మెల్యే ద్వారా అందించారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడి దళితులకు నష్టపరిహారం అందించే విధంగా ఎమ్మెల్యే రమేష్ బాబు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. బాధితులకు సహాయం అందుతుందన్న విషయం తెలిసి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ చింతలమడవెల్లి దళితులను రెచ్చగొట్టి వారిని పక్కదారి పట్టించడంతోపాటు చల్లపల్లిలో దీక్షలు చేపట్టారన్నారు. అదేవిధంగా బుద్ధ ప్రసాద్ అధికారంలో ఉండగా కొత్త మాచర్ల వాటర్ ట్యాంకులో కోతులు మతి చెంది తాగునీరు కలుషితమయ్యి గ్రామంలో 20 మంది వరకు మత్యువాత పడితే ఏం సహాయం చేశారని నిలదీశారు.



మాట్లాడుతున్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, వైసిపి నాయకులు

ఆనాడు రమేష్ బాబు ప్రతిపక్ష పార్టీలో ఉండి ఒక్కో కుటుంబానికి 50,000 చొప్పున సహాయం అందజేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఎంపీపీ తుంగల సుమతి దేవి జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు చల్లపల్లి ఎస్సీ సెల్ నాయకులు మద్దాల వీరాస్వామి కోడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న ప్రసాద్ పాల్గొన్నారు

బీరు సీసాతో భార్యపై దాడి

ప్రజాశక్తి-నందిగామ : భార్యపై భర్త బీరు సీసాతో దాడి చేసిన ఘటన నందిగామలో సోమవారం జరిగింది. నందిగామ బీసీ కాలనీలో నివాసముంటున్న పల్లెపు శ్రీలక్ష్మిపై ఆమె భర్త అంజనేయులు బీరు సీసాతో విచక్షణ రహితంగా దాడిచేసి గాయపరిచాడు. భార్యాభర్తల మధ్య గొడవలు కారణంగా గత ఆరు నెలల నుంచి శ్రీలక్ష్మి విడిగా ఉంటున్నారు. ఉదయం ఇంట్లో ఉన్న భార్యపై విచక్షణ రహితంగా దాడి చేశారు. బాధితురాలిని నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం విజయవాడ తరలించాలని వైద్యులు తెలపడంతో సిఐ కె సతీష్ వెంటనే సొంత ఖర్చులతో ప్రైవేట్ అంబులెన్స్ మాట్లాడి విజయవాడ తరలించారు.

'స్పందన'లో మూడు అర్జీలు

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో మూడు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ జి బాలకష్ణరెడ్డి తెలిపారు. సత్యాలు పాడు గ్రామానికి చెందిన బుడుపుల ఆదిలక్ష్మి తన పాస్ పుస్తకంలో భూమి వివరాలు ఎక్కించాలని, కనుమూరు గ్రామానికి చెందిన రేగళ్ల భవాని తనతో పాటు, తన పిల్లలకు కూడా రేషన్ కార్డులు మంజూరు చేయాలని, గంపలగూడెం మండల రైతు సంఘాల ఆధ్వర్యంలో అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి, మిర్చి, మొక్కజొన్న, మామిడి రైతులకు పరిహారం చెల్లించాలని , బ్యాంకుల్లో అప్పులు తీర్చిన రైతులకు సున్నా ,పావలా ,వడ్డీలు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ అర్జీలు అందజేసినట్లు తహసిల్దార్ వివరించారు. కార్యక్రమంలో ఏవో బి సాయి శ్రీ, ఎంపీడీవో వైవీ రెడ్డి ,ఎంఈఓ బి సోమశేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

మాదకద్రవ్యాల నియంత్రణపై దృష్టిసారించాలి: జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : సమాజంలో మాదక ద్రవ్యాల అరికట్టడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ అన్నారు. సోమవారం స్పందన సమావేశపు మందిరంలో కేంద్ర ప్రభుత్వ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డ్రగ్ డిమాండ్ రిడక్షన్ పై జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల సమస్యను పరిష్కరించుటకు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులపై నిఘా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహ పూర్వకంగా మెలగడం ద్వారా మనస్సు విప్పి మాట్లాడే అవకాశం ఉందని, తద్వారా ప్రతి సమస్యను తల్లిదండ్రులతో పంచుకుంటారన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారి పట్ల పోలీస్ అధికారులుగాని, కౌన్సిలింగ్ నిర్వహించే వారుగాని స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తూ మాదక ద్రవ్యాల వినియోగంపై దుష్ప్రభావాలను వారికి వివరించాలని కోరారు.



మాట్లాడుతున్న జెసి అపరాజితసింగ్

గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా అధికారులు గ్రామాలకు వెళ్లినప్పుడు దీనిపై ప్రత్యేక దష్టి పెట్టి బాధితులను గుర్తించడంతో పాటు సమస్యను పరిష్కరించడంలో కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, బందరు ఆర్డీఓ ఐ.కిషోర్, కెఆర్ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శివనారాయణరెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ బి. రామ్ కుమార్, సైకాలజిస్టు గర్రే శంకరరావు, విజయరత్నం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి భవనం పైనుంచి పడి రోగి మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం చిన్న ఆవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఓ రోగి మూడవ అంతస్తు నుండి ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన సంఘటన సోమవారం జరిగింది. కడుపు నొప్పితో గత రెండు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజా చనిపోవడం అలజడి రేపింది. జ్యూస్ తాగి వాంటింగ్ అవ్వడంతో కిటికీ వద్దకు వెళ్లిన రాజా ప్రమాదవశాత్తు కాలుజారి మూడోవ అంతస్తు నుండి కిందకు పడిపోయాడని రాజా భార్య తెలిపింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ తరలింపు చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం రైల్వే స్టేషన్ మూడో రైల్వే ట్రాక్ లైన్ వర్క్ నిమిత్తం గన్నవరం సెక్షన్, వీరపనేనిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీ సీపీడీసీఎల్ గుణదల కార్య నిర్వహణ ఇంజనీర్ పి హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బిబి గూడెం, గొల్లనపల్లి, గోపవర గూడెం, చిక్కవరం, కొత్తగూడెం, వీరపనేనిగూడెం, మెట్లపల్లి, తెంపల్లి బల్లిపర్రు. ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

'స్పందన'కు గైర్హాజరైతే చర్యలు : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) :ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాల్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జేసి ,జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఆర్డీవో ఐ కిషోర్ కెఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ కె నారాయణ రెడ్డి లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించి అర్జీదారుడికి సకాలంలో న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఇటువంటి ప్రాధాన్యత సంతరించుకున్న కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు హాజరు కాకుండా కిందిస్థాయి సిబ్బందిని పంపించడం పై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ అర్జీల పై సమీక్షించారు. ఈ సమీక్షలో మచిలీపట్నం నగర పాలక సంస్థ అధికారులు పని విధానంపై తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. స్పందన అర్జీలు పరిష్కరించడంలో నగర పాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విరు పని పద్ధతులు మార్చుకోక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మొత్తంగా 95 అర్జీలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

రూ. 5 లక్షల రుణ చెక్ ను అందజేత

స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకొన్న పెడనకు చెందిన అబ్దుల్ రహీమ్ కు నేషనల్ హ్యాండీక్యాప్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రూ.5 లక్షల చెక్కును ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆయనకు అందించారు. ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి. రామ్ కుమార్, బందరు ఆర్డీఓ ఐ.కిషోర్, కేఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ బి.శివనారాయణ రెడ్డి, ఎస్సీ సాధికార సంస్థ జిల్లా అధికారి కే సరస్వతి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు జీవిత బీమా సౌకర్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈ ఏడాది రూ.85 లక్షలు ఆదాయం సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు స్థానిక పీఏసీఎస్ అధ్యక్షులు పాగోలు నాగ సీతారామారావు (ఫణి) తెలిపారు. చల్లపల్లి పీఏసీఎస్ సంఘ మహాజన సభ ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ త్రిసభ్య కమిటీ సారథ్యంలో 2018-19లో రూ.30 లక్షలు, 2019-20లో రూ.34 లక్షలు. 2020-21లో రూ.48 లక్షలు, 2021-22లో రూ.52 లక్షలు సాధించినట్లు తెలిపారు. 2022-23 సంవత్సరంలో రూ.85 లక్షలు లాభాలు సాధించే అవకాశం ఉందన్నారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు చొరవతో కేడీసీసీ బ్యాంక్, పీఏసీఎస్ కలిసి రైతులకు జీవిత బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. లాభాల నుంచి త్వరలో రైతులకు డివిడెంట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పీఏసీఎస్ ను మరింత అభివద్ధి చేసి స్ట్రాంగ్ రూమ్, లాకర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గోడౌన్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. సంఘ మాజీ అధ్యక్షులు మద్దిపట్ల జగన్మోహనరావు, పర్వస్తు వేముల ఏడుకొండలు, కొలుసు సుబ్బారావు, రవి, రైతులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-చల్లపల్లి : సీఎం జగన్ ప్రోత్సాహం, కేడీసీసీ బ్యాంకు సహకా రంతో రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు కొత్త మాజేరు పీఏసీఎస్ ఛైర్మన్ అరజా శివశంకర్ అన్నారు. మండల పరిధిలోని కొత్త మాజేరు వ్యవసాయ శాఖ పరపతి సంఘం మహజనసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ ఆరజా శివశంకర్ మాట్లాడుతూ ఇటీవల కేడీసీసీ బ్యాంకు సహకారంతో లక్షలాది రూపాయలతో నూతన భవనం నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సన్స్ మోతుకూరి నాగమల్లేశ్వరరావు, పల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-గుడివాడ : ఎస్సీలకు అందరితో సమానంగా మత స్వేచ్ఛ కల్పించడం అభినందనీయమని అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ లింగం జాన్‌బెన్నీ అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూచౌక్‌లో బెన్నీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను కల్పించడం అభినందనీమన్నారు. ఈ సందర్భంగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఏఐసీసీ సెక్రెటరీ ముత్యాల జయరాజు, వైసీపీ నాయకులు వెంపటి సైమన్, లింగం శేఖర్‌బాబు, కంటే జయరాజు, మాచర్ల రాజు, కపాకర్, ప్రభాకర్, రాంబాబు, పాల్గొన్నారు.

ముదురుతున్న ఆశీళ్ల టెండరు వివాదం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆశీళ్ల వసూలుకు టెండర్లు పిలిచి టెండర్లు పాడే సమయంలో ఎక్కువ మందికి సమాచారం చేరవేయకుండా కనీసం కొండపల్లి మున్సిపల్ కౌన్సిలర్లకు సమాచారం అందించకుండా టెండర్‌ను తక్కువకే అప్పగించడంపై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరించారంటూ ఆరోపిస్తున్నారు. ఎవరికి సమాచారం అందించకుండా వేసిన టెండర్లను వెంటనే రద్దుచేయాలని కోరుతూ ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మార్చి 24న జరిగిన వేలంపాటలో ఆశీలు టెండర్‌ను అడపా దుర్గాప్రసాద్ అనే వ్యక్తి రూ.10లక్షల 25 వేలు వేలంపాటలో దక్కించుకున్నట్లుగా తమకు ఆలస్యంగా తెలిసిందని, వేలంపాట విషయాన్ని అందరికి కనపడేటట్లు నోటీసుబోర్డులో పెట్టలేదన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడేలాగా టెండర్ రద్దు చేసి మరల నిర్వహించాలని కోరినట్లు వివరించారు.

పాత టెండర్ విధానం రద్దు చేసి బహిరంగ టెండర్ పిలవాలి

సిపిఎం మండల కార్యదర్శి యం మహేష్

కొండపల్లి మున్సిపాలిటీలో ఆశీళ్ల టెండర్ విధానంలో చోటు చేసుకుంటున్న వివాదం నేపధ్యంలో సిపిఎం మండల కార్యదర్శి యం మహేష్ స్పందిస్తూ ప్రస్తుత టెండర్ రద్దు చేసి మళ్లీ బహిరంగ టెండర్ పిలవాలని డిమాండ్ చేశారు. ఆశీళ్ల టెండర్ పేరుతో చిరు వ్యాపారులపై భారాలు వేయొద్దని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఆలేటి విరలరావు ఇర్లా కొండలరావు బి వెంకటేశ్వర్రావు బేబీసరోజిని పార్వతి నారాయణ బాబ్జీ స్వరూపరాణి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యం : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రతి పేదవానికి మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని 104 వాహనాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో గడపవద్దకే వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. జిల్లాకు కేటాయించిన ఏడు నూతన 104 వాహనాలను కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, నగర మేయర్ రాయనభాగ్యలక్ష్మి, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ సోమవారం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా గ్రామాలలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రులలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన రోగులను పరీక్షించి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించేందుకు 104 వాహనం వైద్య బృందం కృషి చేస్తుందన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా తొమ్మిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరాన్ని బట్టి మందులను అందజేస్తున్నామన్నారు. కిశోర బాలికలలో రక్తహీనత ఉన్నవారిని గుర్తించి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు టి. శ్రీకాంత్, యం.శివరామకృష్ణ, కె.గీతాంజలిదేవి, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, జిల్లా టిబి కంట్రోల్ అధికారి డా.జె.ఉషారాణి పాల్గొన్నారు.





విద్యార్థులకు నీటి సంరక్షణపై పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నీటిని పొదుపుగా వాడుతూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని దాల్మియా సంస్థ ప్రతినిధి ఎస్.ఎస్.రావు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా దాల్మియాభారత్ సంస్థ ఆధ్వర్యంలో కరెన్సీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా విజేతలకు బహుమతులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో నీటి వినియోగం రోజు రోజుకూ పెరిగిపోతుందని, అయితే పొదుపుగా వాడితే భావితరాలకు కూడా అందించగలుగుతామని తెలిపారు. ప్రస్తుతం నీటి పరిరక్షణ అంతర్జాతీయంగా ఆందోళనకరంగా మారిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పాఠశాల విద్యార్థులకు నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

చండీయాగం షెడ్డు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-భవానీపురం: ఏప్రిల్ 27 తేదీ నుండి మే 3వ తేదీ వరకు శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం వద్ద జరగనున్న సహస్ర చండీయాగం ప్రాంగణంలో సోమవారం షెడ్ నిర్మాణానికి శక్తి పీఠం పీఠాధిపతి కరుమారి దాసు లాంఛనంగా భూమిపూజ నిర్వహించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ యాగ ప్రాంగణంలో 72 అడుగుల ఎత్తులో మహా చండీ నిలువెత్తు మట్టి విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు.

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: వెలంపల్లి ఫౌండేషన్ చైర్మన్ సాయి అశ్విత పుట్టిన రోజును పురస్కరించుకొని స్థానిక బ్రాహ్మణ వీధిలోని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఇంటి వద్ద సోమవారం తోపుడు బండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలంపల్లి ఫౌండేషన్ సభ్యులు వెలంపల్లి రాఘవ నర్సింహారావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, 52వ డివిజన్ వైఎస్సీపీ పార్టీ ఇన్‌ఛార్జి తంగెళ్ల రామచంద్రరావు, వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎండి హబీబుల్లా, వైసీపీ నాయకులు చిచ్చా తదితరులు పాల్గొన్నారు.



కొండపల్లిలో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఇందిరమ్మ కాలనీలో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, కుక్కల బెడద సమస్య పరిష్కరించాలని కోరుతూ కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లుకు స్థానిక మహిళలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ తక్షణమే శాంతినగర్ ఇందిరమ్మ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వరూపరాణి, ఎస్.రాణి, మణి, వెంకటరత్నం, లక్ష్మి, పుష్ప, కళ్యాణి, సిపిఎం నాయకులు ఎ.విఠల్‌రావు, ఇర్లా కొండలరావు, బి వెంకటేశ్వరరావు, బేబీ, పార్వతి, బాబ్జీ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



టిటిడి తరహాలో లడ్డూ ప్రసాదం : కర్నాటి



సమావేశంలో మాట్లాడుతున్న దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: టిటిడి తరహాలో లడ్డూ ప్రసాదాన్ని క్వాలిటీ, క్వాంటిటీ పెంచేలా తగు చర్యలు తీసుకోనున్నట్లు దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. మహామండపం ఆరవ అంతస్తులో సోమవారం దుర్గగుడి పాలకమండలి సమావేశం జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ నూతనంగా వివాహాలు చేసుకుని దుర్గమ్మ దర్శనానికి కొంగుముడితో వచ్చే వధూవరులకు అంతరాలయ దర్శనం చేయించి, ఆశీర్వచనం ఇవ్వబోతున్నట్లు చెప్పారు. ఉత్సవమూర్తులకు బంగారు మకరతోరణం పెట్టబోతున్నామని, హారతికి వచ్చే యాత్రికులకు ఉచితంగా లడ్డూ ప్రసాదాన్ని ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సెక్యూరిటీ నిమిత్తం మెటల్ డిటెక్టర్‌తో యాత్రికులను స్కాన్ చేసే వచ్చేలా ఏర్పాటు చేస్తామని, ఘాట్ రోడ్‌లో గాని ఇతర ప్రాంతాల్లో టాయిలెట్స్‌ను వెస్ట్రన్ పద్ధతిలో ఏర్పాటు చేస్తామన్నారు. దుర్గాఘాట్‌లో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు రూమ్, క్లోక్ రూమ్‌ల కోసం టెండర్స్ పిలిచామని తెలిపారు. కేశఖండనశాలలో పర్యవేక్షణ ఉండేలా ఏఈవో స్థాయి అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమిస్తామని, పాలకమండలి నుండి ఒకరు, సూపరింటెండెంట్ స్థాయిలో ఒకరు, సీసీ కెమెరాల పర్యవేక్షణతో త్రిమెన్ కమిటీ వేయబోతున్నట్లు వివరించారు. లిఫ్ట్ దగ్గర, కేశఖండన శాల, ఈవో చాంబర్ దగ్గర భక్తుల సలహాలు, సూచనల కోసం సజెషన్ బాక్సులను ఏర్పాటు చేస్తామన్నారు. వాటిని నెలకొకసారి వాటిని పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఉద్యోగులు డ్రెస్ కోడ్ తప్పకుండా పాటించాలని, వారికి రెండు జతలు డ్రెస్‌లు దేవస్థానం నుండే ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో దుర్గగుడి ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



వియంసి 'స్పందన'కు 35 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ

సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. వియంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మేయర్‌తో పాటు కమిషనర్ స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు. ప్రజల వద్ద నుంచి స్వీకరించిన అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని మేయర్, కమిషనర్ ఆదేశించారు. స్పందనలో ఇంజనీరింగ్ విభాగానకు సంబంధించి అత్యధికంగా 15 అర్జీలు రాగా, పట్టణ ప్రణాళిక విభాగనకు సంబంధించి మూడు అర్జీలు, పబ్లిక్ హెల్త్ విభాగం మూడు, రెవిన్యూ ఏడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) ఆరు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి 'స్మార్ట్ పెన్షన్ ప్లస్' ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సంస్థ స్మార్ట్ పెన్షన్ ప్లస్ పథకాన్ని తీసుకువచ్చినట్లు సంస్థ హెడ్ అనీష్ కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్‌మెంట్ తరువాత అనేక రకాలైన ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో కొత్త స్కీమ్‌ను రూపొందించినట్లు తెలిపారు. దీనిలో ఒక వ్యక్తితో పాటు తన జీవిత భాగస్వామికి సైతం ప్రయోజనం కల్పించే విధంగా రూపొందించారన్నారు. ప్రీమియం చెల్లింపు వ్యవధితో పాటు, తిరిగి తీసుకునే మొత్తం కాల వ్యవధిని నిర్ణయించుకోవచ్చని తెలిపారు. పాలసీదారు ఆదాయాన్ని వెంటనే లేదా కొన్ని సంవత్సరాల తరువాత తీసుకునే సౌలభ్యం కూడా ఉందని పేర్కొన్నారు.

భద్రాచలానికి అదనపు సర్వీసులు

ప్రజాశక్తి-విజయవాడ: శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ నెల 29 నుంచి 30 వరకు (రెండు రోజులు) భద్రాచలంనకు అదనపు ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి ఎంవై దానం తెలిపారు. ఈమేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ...శ్రీరామనవమి సందర్భంగా పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం నడుపుతున్న 30 షెడ్యూల్ బస్సులతో పాటు అదనంగా మరో 90 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. జిల్లాలోని జగ్గయ్యపేట నుంచి నాలుగు బస్సులు, తిరువూరు నుంచి 15, విజయవాడ నుంచి మరో 71 సర్వీసులను నడుపుతామన్నారు. టికెట్స్ కోసం ఆన్‌లైన్ రిజర్వేషన్ సదుపాయం కల్పించామన్నారు. ప్రత్యేక బస్సుల్లో కూడా సాధారణ చార్జీలు మాత్రమే వసూలు చేస్తారన్నారు. ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆర్ఎం దానం కోరారు.

డిపాజిట్లకు 'ఫినో పేమెంట్స్' అధిక వడ్డీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గ్రామీణ ప్రాంతవాసులకు ఫినో పేమెంట్స్ బ్యాంకు అధిక వడ్డీని అందించే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలను అందిస్తున్నట్లు బ్యాంకు ప్రతినిధి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్‌డి అనేది పొదుపు, పెట్టుబడి కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఎక్కువ మంది ఎఫ్‌డిలో నిధులను పొదుపు చేయడానికి ఇష్టపడుతున్నారని తెలిపారు. ఫినో బ్యాంకు ఈనెల 24 నుండి ఎఫ్‌డి ఆఫర్‌తో కస్టమర్లకు భద్రత, వృద్ధిని పెంచే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఫినో బ్యాంకుకు ప్రస్తుతం 67 లక్షల మంది కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు సంబంధించి వివిధ కేటగిరీలుగా వడ్డీని అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు బ్యాంకు ప్రతినిధులను సంప్రదించవచ్చని తెలిపారు.

పిఎఫ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వివిధ సంస్థలలో పనిచేసే సిబ్బంది పిఎఫ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అలాగే పిఎఫ్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవచ్చని ఎన్‌టిఆర్ జిల్లా పిఎఫ్ నోడల్ అధికారి పి.జవహర్‌లాల్ అన్నారు. ప్రతి నెలా జిల్లా కేంద్రాలలో నిధి ఆప్కే నికట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎనికెపాడులోని ఎస్ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో పిఎఫ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కార్మికులు, వివిధ సమస్యల యజమానులతో ప్రత్యేకంగా అధికారులు సమావేశం నిర్వహించారు. పిఎఫ్‌కు సంబంధించిన పలు సూచనలు అందించడంతో పాటు ఎవరికైనా ఎటువంటి సమస్యవచ్చినా వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే పులువురు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించారు. ఈకార్యక్రమంలో పిఎఫ్ కమీషనర్ –2 ఎన్.శ్రీకాంతరెడ్డి పర్యవేక్షించగా, పిఎఫ్ ఆఫీసు సిబ్బంది శ్రీనివాసరావు, శివశంకర్, శ్రీధర్ రెడ్డి, తులసీ, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జవహర్‌లాల్